సంక్షేమ పథకాలపై గ్రామ సభలు

- అర్హుల జాబితాలో తమ పేర్లు లేవంటూ పలు గ్రామాల్లో నిరసనలు
- పథకాల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకున్న ప్రజలు
- అర్హులందరికీ పథకాలు అందుతాయన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆలేరురూరల్ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలం మంతపురి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వంలో సరి చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీఈఓ గోపాల్, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

రాజాపేట : ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఆర్‌డీఓ కృష్ణారెడ్డి, ఏడీఏ శాంతి నిర్మల, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ, ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కాల్వపల్లి, లక్ష్మక్కపల్లి, దూదివెంకటాపురం, బూర్గుపల్లి, రేణికుంట, కొత్తజాల గ్రామల్లో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ దినకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ మేలు

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జలాల్‌పురం, మెహర్‌నగర్‌లోని గ్రామ సభలతో పాటు మున్సిపాలిటీలోని 10, 6వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, డీపీఓ మండల ప్రత్యేకాధికారి సునంద, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ మోటి రజితరాజు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, మండల, పాక మల్లేశ్, భారత లవకుమార్, సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, ఏర్పుల శ్రీనివాస్, రెవెల్లి యాదయ్య పాల్గొన్నారు.

అధికారులతో వాగ్వాదం..

జలాల్‌పురం, మెహర్‌నగర్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో పథకాల లబ్ధిదారులు ముసాయిదా జాబితాను అధికారులు చదివి వినిపించారు. జలాల్‌పురంలో కేవలం 18 మంది పేర్లు మాత్రమే రేషన్‌కార్డుల లబ్ధిదారులకు గ్రామస్తులు అభ్యంతరం చెప్పారు. మెహర్‌నగర్‌లో భూమి ఉండి కంపెనీలో పనిచేసే కూలీల పేర్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో పేర్లు ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ముసాయిదా జాబితాలోని పేర్లను రద్దు చేయాలని తీర్మానం చేశారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

మోత్కూరు: సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ఇందుకోసం తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి మండలంలోని పాలడుగు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా సంక్షేమ పథకాల జాబితాను గ్రామ సభలో చదవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యమన్నారు. గ్రామసభలో ప్రత్యేక అధికారులుయాదయ్య, రమణి, తహసీల్దార్ రాంప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : మంతపురి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో..

మున్సిపాలిటీ పరిధిలోని 1, 5, 9వార్డుల్లో సోమవారం ప్రజా పాలన గ్రామ సభలను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, మలిపెద్ది రజిత, దబ్బెటి విజయ, వార్డు ఆఫీసర్లు సంధ్యారాణి, వేణుగోపాల్, శ్రవణ్, ఏఈఓ గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

అడ్డగూడూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండలంలోని మానాయికుంట, చిర్రగూడూరు, చిన్నపడిశాల, బొడ్డుగూడెం గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. మానాయికుంట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గ్రామ సభల్లో మండల ప్రత్యేకాధికారి వి. కృష్ణ, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, ఎంఈఓ సవిత, ఏఓ పాండురంగాచారి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

భువనగిరి మండలంలో..

భువనగిరి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మండలంలోని తాజ్‌పూర్, సిరవేణికుంట, ముత్తిరెడ్డిగూడెం, వడాయిగూడెం, ఎర్రంబెల్లి, జమ్మాపూర్, ముస్యాలపల్లి, నందనం, బొల్లేపల్లి, రామచంద్రపురం గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. తాజ్‌పూర్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొనగా నందనం గ్రామంలో జరిగిన గ్రామ సభలో జెడ్పీ సీఈవో శోభరాణి పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో..

భువనగిరిటౌన్ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ గంగాధర్ కలెక్టర్ గంగాధర్ అన్నారు. మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట ఆర్డీఓ కృష్ణారెడ్డి ఉన్నారు.

బొమ్మలరామారం : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మంగళవారం మండలంలోని యావపూర్, మల్యాల, పెద్దపర్వతాపూర్,తిర్మలగిరి,వాలు తండా, జలాల్‌పూర్, ఫకీర్‌గూడెం, రామస్వామి తండా, ప్యారారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. యావపూర్‌లో గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామ సభల్లో మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఇరిగేషన్ డీఈఈ కవిత, ఎంపీఓ శ్రీ మాళిని ఎంఆర్‌ఐలు వెంకట్ రెడ్డి, నరేష్, సర్వేయర్ శ్రీనివాస్,ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓలు మౌనిక రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

వలిగొండ : ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అక్కంపల్లి , చిత్తాపురం, దుప్పెల్లి, ఏదుళ్లగూడెం, గోకారం, గొల్లపెల్లి, కంచనపెల్లి, నరసాయగూడెంలలో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి జగన్నాధం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఎంపీఓ కేధారీశ్వర్, ఆర్‌ఐలు మనోహర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


బీబీనగర్: రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామ సభలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

రామన్నపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు. మంగళవారం బోగారం, నీర్నెముల, లక్ష్మాపురం, పల్లివాడ, ఇస్కిళ్ల, బాచుప్పల గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. లక్ష్మాపురంలో అధికారులు ప్రకటించిన జాబితాపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారులతో వాగ్వాదం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, బి. గాలయ్య, రవూఫ్‌అలీ, ఎజాజ్ అలీఖాన్, వెంకన్న, రాంప్రసాద్, శోభారాణి, గాలయ్య, రాజేశ్వర్, రోహిణి, వెంకన్న, శ్రీనివాస్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రాజిరెడ్డి, గంపల రామచంద్రారెడ్డి, కూనూరు సాయికుమార్, మద్దెపురి ఐలయ్య, బొక్క పురుషోత్తంరెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చౌటుప్పల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1, 4, 7, 9, 20వ వార్డుల్లో మంగళవారం ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఆయా వార్డు సభల్లో మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, అంతటి విజయలక్ష్మి, కాసర్ల మంజుల, దండ హిమబిందు, ఎండి.బాబాషరీఫ్, వార్డు ప్రత్యేకాధికారులు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఎల్లంబావి, కాట్రేవ్, ఎనగంటితండా, చింతలగూడెం, కుంట్లగూడెం, ఖైతాపురం గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు.ఎల్లంబావి, ఖైతాపురం గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి పి.రవీందర్ పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలోమండల ప్రత్యేకాధికారి పి. రవీందర్, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీఓ అంజిరెడ్డి, ప్రత్యేకాధికారులు శేఖర్, శ్రీనివాస్, సిద్ధార్థ కుమార్, పృధ్వీరాజ్, కార్యదర్శులు డి.రామకృష్ణ, బి.శివకుమార్, రాజేందర్‌రెడ్డి, సక్కుబాయి, కిరణ్, అనూష, ఏఈఓ వెంకటేష్, లావణ్య, కీర్తన, శంకరయ్య, ఆర్‌ఐ రాంరెడ్డి, సుధాకర్‌రావు పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని అనంతారం, మాసానపల్లి, గంగాపురం, బూర్జుబావి, వంగాల గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. అధికార పార్టీ నాయకులు తయారు చేసిన లిస్టును గ్రామ సభలో చదివి వినిపించారే తప్పా నిజమైన లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని పలువురు ఆరోపించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ జలకుమారి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, వెటర్నరీ డాక్టర్ యాకూబ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆనంద్, ఐబీ ఏఈ పరమేశ్వర్, పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటిలోని 1, 2, 3వ వార్డుల్లో మంగళవారం ప్రజా పాలన వార్డు సభలను నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు రాని వారు తమ పేర్లు రాకపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


మోత్కూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్, చిత్రంలో కలెక్టర్ హనుమంతరావు


యాదగిరిగుట్ట : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి, చొల్లేరు, మర్రిగూడెం, మహబూబ్‌పేట, చిన్నకందుకూరు, రామాజీపేట గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. వంగపల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా అలానే వదిలేశారని.. వాటిని అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. చొల్లేరు గ్రామంలోని సభలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ సలీం, ఏఓ సుధారాణి, డీటీ నర్సింహారావు, పీఆర్‌ఏఈ పూర్ణచందర్‌రావు, ఇరిగేషన్ ఏఈ బీకు, ఆర్‌ఐలు విజయసింహారెడ్డి, శ్రీకాంత్, ఏఈఓలు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని ఆరేగూడెం, అమ్మనబోలు, పెద్దబావి, చందేపల్లి, నాంచారిపేట, కొండాపూర్ గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదని అధికారులను నిలదీశారు. అమ్మనబోలు గ్రామంలో సభ మొదలైన నిమిషాల వ్యవధిలోనే అధికారులు ప్రజల అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండ ముగించారు. గ్రామ సభల్లో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, డీటీ జయమ్మ, మండల వ్యవసాయ అధికారి రమాదేవి, ఆర్‌ఐ రామారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అల్లందేవిచెర్వు, గంగమూలతండా, కడపగండితండా, బోటి మిదితండా, చిమిర్యాల, కడిలబావితండా గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. అల్లందేవిచెర్వులో పథకాల లబ్ధిదారుల జాబితాను చదువుతుండగా పలువురు అడ్డుకున్నారు. అర్హులకు పథకాలు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ప్రత్యేకాధికారి జయశ్రీ, ఏవో వర్షిత్‌రెడ్డి, ఎంపీఓ నర్సింహారావు, శ్రీను, పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గూడూరు, రహీమ్‌ఖాన్‌గూడెం, రాయరావుపేట, చిన్నరావులపల్లి, జంపల్లి, గుర్రాలదండి, ముగ్దుంపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. పథకాల లబ్ధిదారుల ఎంపికపై ప్రజలు, అధికారుల మధ్య పలు చోట్ల వాగ్వాదం చోటు చేసుకుంది. రహీమ్‌ఖాన్‌గూడెంలో బీఆర్‌ఎస్ నాయకులు గ్రామ సభలో ఆందోళనకు దిగారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రాయరావుపేటలో జాబితాలో అర్హుల పేర్లు లేవంటూ బీఆర్‌ఎస్ నాయకులు అధికారులతో వాగ్వాదం చేయడంతో పాటు దరఖాస్తులను చింపి అధికారుల ముఖంపై విసిరి కొట్టారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం మండలంలోని సింగారం, రాయిపల్లి, ఉప్పలపహడ్, మోదుభావిగూడెం, సర్వేపలి, లింగరాజుపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. జాబితాలో అర్హుల పేర్లు లేవని పలువురు అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజారామ్, ఐబీ డీఈ సునిల్ ప్రసాద్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాములునాయక్, డీఈ షఫీయొద్దీన్, ఎస్‌ఐ కృష్ణయ్య, ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


భువనగిరి : తాజ్‌పూర్ గ్రామ సభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గంగాధర్


రామన్నపేట : బోగారం గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి


చౌటుప్పల్ : వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మండలంలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో బుధవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఆర్.సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని సబ్‌స్టేషన్ పరిధిలో చౌటుప్పల్, తాళ్లసింగారం, లక్కారం, జైకేసారం సబ్‌స్టేషన్ పరిధిలో నేలపట్ల, జైకేసారం , అస్సోనిగూడెం, వలిగొండ మండలం వర్కట్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

23,24న బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు

భువనగిరి : పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 23, 24తేదీల్లో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ మంగళవారం తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువజన కేంద్రం సౌజన్యంతో నిర్వహించే ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ క్రీడలు ఉంటాయన్నారు. పోటీల్లో ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

26న డప్పుల ప్రదర్శన

చౌటుప్పల్ : పట్టణం లో ఈ నెల 26న వంద డప్పుల ప్రదర్శనను నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగంగా వంద డప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో మీసాల గణేష్, ఉబ్బు ఉపేందర్, నక్క మహేష్, బర్రె సుధాకర్, బద్రి గాలయ్య, ఊదరి వెంకటేష్, బొడ్డు శ్రావణ్, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సరఫరా చేయాలి

భువనగిరిటౌన్ : రేషన్‌షాపుల ద్వారా 14రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు కల్లూరి నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, కేరళ తరహాలో 14రకాల వస్తువులు పంపిణీ చేయాలని సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో ఐద్వా టౌన్ కమిటీ సభ్యురాలు అంబటి లలిత, నాయకులు అంజలి, సునీత, శరణ్య, మాధవి, హారిక, అలివేలు, మంజుల పాల్గొన్నారు.

చెవిలో పూలు పెట్టుకుని నిరసన


చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు

రాజాపేట : కాళేశ్వరం 15 ప్యాకేజీతో మల్ల చెరువు ద్వారా రాజాపేటకు సాగుజలాలు అందించాలని మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చెవిలో పూలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గొడుగు రాజు, జన్నెపల్లి రవీందర్‌రెడ్డి, రెడ్డబోయిన రాజు, బాలరాజురెడ్డి, గొడుగు లచ్చయ్య, మోర చంద్రయ్య, రామచంద్రం, బాలరాజు, సుధాకర్, పెద్ద కిష్టయ్య, రాజు, ఐలయ్య, రవి, రామచంద్రం, కనకయ్య, రవి, రైతులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మంగళవారం దివీస్ పరిశ్రమ సహకారంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గవ్వల రాములు , పీడీ వినోద్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యాయులు భాను ప్రసాద్, భాస్కర్, సతీష్‌కుమార్, పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన కుర్న శాంతబాయి-భాగులు దంపతుల జ్ఞాపకార్థం మంగళవారం వారి కుటుంబ సభ్యులు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో దయాకర్, శ్రీను, కిరణ్, గీత, జ్యోతి, హారిక, ప్యారారం రాములు, పుల్లూరి వాసుదేవ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో బీబీఏ లాజిస్టిక్స్ కోర్సు చేసి ఎంఎస్సీ కంపె నీలో ఇంటర్‌షిప్‌కు ఎంపికైన 15మంది విద్యార్థుల కు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, నవీన్, బాలేశ్వర్, వెంకటరమణ,శ్రావణి, శైలేష్, వీరేందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి : ఎస్టీటీయూ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీటీయూ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బత్తుల దశరథ, కృష్ణమూర్తి, రామ్ దయాకర్‌రెడ్డి, రవి, శ్రీధర్, సరిత,సత్తయ్య, మల్లేష్, పరుశురాములు,నరసయ్య ఉన్నారు.

టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

రాజాపేట : తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు నాయకులు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను మండల విద్యాధికారి చందా రమేష్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నితీష్‌కుమార్ మాట్లాడారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట వీరభద్రం, రాష్ట్ర కౌన్సిలర్ ముసుకు వెంకట్‌రెడ్డి, జిల్లా బాధ్యులు పరిపూర్ణాచారి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి టౌన్ : పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ 17వ మహాసభను నిర్వహించారు. ఈ సభలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ మాయ కృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శాస్త్రీయ విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడే భారతదేశంలో విద్యా విధానం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. హామీ లను అమలు చేయకుంటే ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం సంఘం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎండీ నేహాల్, ఈర్ల రాహుల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శివ, జిల్లా కమిటీ సభ్యుడు భవానీశంకర్, పూజిత, మేఘన, మనీషా, నందిని, సుష్మ, వెన్నెల, సోహన్, మహేష్, హర్షవర్ధన్, శేషు, శ్రీధర్, ఆకాష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహా జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడే మాటూరి బాల్ రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహా సభ పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, గణపతి రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకట్ రెడ్డి, కొండే కిష్టయ్య, కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం పాల్గొన్నారు.

పథకాల అమలులో రాజకీయ జోక్యం తగదు


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

చౌటుప్పల్ రూరల్ : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కోసం లబ్ధిదారులు ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మందోళ్లగూడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎదుట రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య, గడ్డం వెంకటేష్, మండల నాయకులు చెన్నబోయిన వెంకటేష్, కొండె శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, చింతల సుదర్శన్, తడక మోహన్, శేఖర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డీఈవో సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలన్నారు. అధికార దుర్వినియోగం పాల్పడిన సంబంధిత విద్యాధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శులు రాజగోపాల్, జీవి రమణారావు, ఆడిట్ కమిటి కన్వీనర్ జె కరుణాకర్, జిల్లా నాయకులు నర్సిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

సిద్ధిరాములుకు నివాళి

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సంగి సిద్ధిరాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంగళవారం అతడి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సంగి వేణుగోపాల్, ఇమ్మడి దశరథ గుప్తా, మంద రాములు, డి.అయిలయ్య, శ్రీనివాస్ ఉన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు మందడి రామకృష్ణారెడ్డి, బాలకొమురయ్య, భాస్కర్, సుధాకర్, బాలమల్లు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీకోదండరామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు కంచుమర్తి మణి-సునీత దంపతులు మంగళవారం రూ.4లక్షల విరాళం అందజేశారు. పురాతన చరిత్ర గల శ్రీకోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కట్టా రాజుగౌడ్, శ్రీతిరుమలనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, గొడుగు చంద్రమౌళి, రంగారామాగౌడ్, మహదేవుని రాజు, శంకర్ నాయక్, శంకర్ పాల్గొన్నారు.

చెరువు కత్వ, కాల్వకు మరమ్మతులు చేయాలని వినతి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ పెద్ద చెరువు కత్వ, కాల్వకు మరమ్మతులు చేయించాలని కోరుతూ మంగళవారం గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభకు హాజరైన ఎమ్మెల్యే మందుల సామేల్, కలెక్టర్ హనుమంతరావులకు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, పిట్టల చంద్రయ్య, కొంపెల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వెండి యాదగిరి, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి కలెక్టరేట్ ఏఓ జగన్, డీపీఆర్‌ఓ అరుంధతి, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, కరుణాకర్, రవి, సోమయ్య, మల్లేష్ , నవీన్, పాములపర్తి లక్ష్మీ నారాయణ, బండారు జగదీష్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే జీఓ విడుదల

భువనగిరి : ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్లకు సంబంధించిన జీవోను విడుదల చేసినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాములు, ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద పెంచిన కూలీ రేట్లకు సంబంధించి జీవో విడుదలపై సివిల్ సప్లయి కార్మికులు ఏఐటీయూసీ నాయకులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. సమ్మె ఫలితంగానే హమాలీ రేట్ల రూ.26నుంచి రూ.29లకు పెరగడంతో పాటు స్వీపర్లకు సైతం పెరిగిందన్నారు. పెంచిన రెట్లకు సంబంధించి జీవోను విడుదల చేసినందుకు గాను ప్రభుత్వానికి సంబంధిత మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, సామల శోభన్ బాబు, భాస్కర్, పల్లె శ్రీనివాస్, స్వామి, బస్వయ్య, జగన్, సత్యనారాయణ, చంద్రయ్య, పాండరి, కరుణాకర్, వంశీ, రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాములు, ఇమ్రాన్

వాటర్ ప్లాంట్ ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం, మెహర్‌నగర్ గ్రామాలలో దివీస్ లేబోరేటరీస్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ప్యూరిఫై వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూధన్‌రెడ్డి, కళ్లెం రాఘవ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఏర్పుల శ్రీనివాస్, రెవెల్లి యాదయ్య, ఊదరి మల్లేశం, కోట సురేందర్, ఆకుల వెంకటేశం, నక్క శ్రీనివాస్‌రెడ్డి, పాలకూర్ల ఆగయ్య, పక్కీరు నర్సిరెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, సాయిలు పాల్గొన్నారు.


వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే